శుక్ర వారం
17-03-2023
సంపుటి - 08,
సంచిక - 275
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh

RNI NO: TELTEL/2016/73311

www.samasamajam.in

సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

హాస్టినాలో హై డ్రామా

ఇడి విచారణకు కవిత గైర్హాజరు

- లాయర్ భరత్ ద్వారా సమాచారం
- ఉదయం నుంచి న్యాయ నిపుణులతో మంతనాలు
- సుప్రీం ఆదేశాల మేరకు నడచుకుంటామని వెల్లడి
- ఇడి ముందుకు కవిత హాజరు కావడం లేదన్న భరత్
- మహిళగా తనకున్న హక్కుల మేరకు నడుచుకుంటున్నారని వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి16(సమసమాజం): రాజధాని హస్తినలో హైడ్రామా నెలకొంది. ఇడి విచారణకు హాజరవుతానన్న కవిత గురువారం విచారణకు హాజరు కాకుండా మెలిక పెట్టారు. తన లాయర్ ద్వారా హాజరు కావడం లేదని సమాచారం అందించారు. మహిళల విచారణకు వెసలుబాటు ఉందని, ఆ మేరకు కవిత హాజరు కావడం లేదని పేర్కొన్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఆమె తాను హాజరుకాలేనని తెలిపినట్లు సమాచారం. అనారోగ్య కారణాలు, సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ వివరాలను ఈడి అధికారులకు ఈమెయిల్ ద్వారా పంపారని అంటున్నారు. మరో లాయర్ భరత్ ఇదే విషయం చెబుతూ..కవిత ఇడి విచారణకు హాజరు కావడం లేదన్నారు. ఈ క్రమంలో ఢిల్లీ తుగ్లక్ రోడ్డులో కెసిఆర్ అధికారిక నివాసం వద్ద ఉదయం నుంచి హైడ్రామా నెలకొంది. ఢిల్లీ లిక్కర్‌స్కాం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) విచారణకు ఎమ్మెల్సీ కవిత గైర్హాజరయ్యారు. విచారణకు రోజు విచారణకు హాజరయ్యేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ నెల 11న జరిగిన విచారణ సమయంలో అడిగిన పత్రాలను న్యాయవాది భరత్ ద్వారా ఈడి అధికారులకు పంపారు. అయితే విచారణకు గైర్హాజరుకావడంపై ఈడి అంగీకరించే అవకాశం లేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. మహిళలను ఈడి కార్యాలయానికి పిలిచి విచారణ జరపడంపై ఆమె సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. సుప్రీం ఇచ్చే సూచనల తరవాతనే కవిత ఇడి విచారణకు హాజరవుతారని అంటున్నారు. ఇకపోతే ఉదయం నుంచి కెసిఆర్ నివాసంలో కెటిఆర్, హరీష్ రావు తదితరులు న్యాయ నిపుణులతో చర్చించారు. వారిచ్చిన సూచనల మేరకే కవిత విచారణకు గౌర్హాజర య్యారు. ఈ

3వ పేజీలో...

పేపర్ లీకులో అధికార పార్టీ నేతలు

- కేటీఆర్ కుసన్నల్లోనే వ్యవహారం
- బిజెఇఐఎం కార్యకర్తలపై నాన్ బెయిలబుల్ కేసులు
- మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్

హైదరాబాద్,మార్చి16(సమసమాజం): టీఎస్పీఎస్సీ క్వశ్చన్ పేపర్ల లీకేజీపై ఆందోళనకు దిగిన బీజేవైఎం కార్యకర్తలను అరెస్టు చేసి నాన్ బెయిలెబుల్ కేసులు పెట్టడాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తప్పుబట్టారు. ఉండటం వేస్టని, వెంటనే కేటీఆర్ మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ చేసినవాళ్లంతా బీఆర్ఎస్ కార్యకర్తలేనని, వాళ్లందరూ ఎదో ఒక పదవితో సంబంధం ఉన్నవాళ్లేనని తెలిపారు. ఈ ఘటనలో కారణం అయిన నిందితులను బీఆర్ఎస్ పార్టీ కాపాడే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. అరెస్టయిన కార్యకర్తలను పరామర్శించడానికి గురువారం చంచల్ గూడ సెంట్రల్ జైల్ కు వెళ్లిన బండి సంజయ్.. రాష్ట్ర ప్రభుత్వ పనితీరును తప్పుబట్టారు. సీఎం కేసీఆర్, కేటీఆర్ రాష్ట్రంలో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. తప్పు చేసినవాళ్లను వదిలిపెట్టి న్యాయం కోసం పోరాడుతున్నవాళ్లను అరెస్టు చేయడమేంటని ప్రశ్నించారు. దాదాపు ఏడుగురు బీజేవైఎం కార్యకర్తలను అరెస్ట్ చేసి వాళ్లపై నాన్ బెయిలబుల్ వారెంట్ పెట్టడం పై పోలీసులపై ఆగ్రహం

3వ పేజీలో...

కవిత ఇడి కేసులో ఇరు పార్టీల డ్రామా

ఎన్నికల ముందు ప్రజల్లో మార్కులు కొట్టేసే యత్నం

పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు

నిజామాబాద్,మార్చి16(సమసమాజం): కవిత ఇడి కేసులో బిజెపి, బిఆర్ఎస్ దొంగాట ఆడుతున్నాయని అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విమర్శించారు. బెంగాల్ ఎన్నికలకు ముందు అక్కడ జరిగిన డ్రామా ఇక్కడా రిపీట్ అవుతోందన్నారు. ఈ రెండు పార్టీలు కుమ్మక్కయి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని మండిపడ్డారు. స్వయం పాలనతో కూడిన సామాజిక తెలంగాణిళి కాంగ్రెస్ లక్ష్యమన్నారు టీపీసీసీ

3వ పేజీలో...

నోబెల్ శాంతి రేసులో ప్రధాని మోడీ

నోబెల్ అవార్డ్స్ కమిటీ డిప్యూటీ ఛైర్మన్ అస్లే టోజే

న్యూఢిల్లీ,మార్చి16(సమసమాజం): ప్రపంచం శాంతిని, స్నేహాన్ని కోరుకోవడంలో ప్రధాని మోడీ ఎప్పుడూ ముందుంటారు. కరోనా మహమ్మారిని తరిమి కొట్టి దేశాన్ని ఆర్థిక సంక్షోభంలో పడనీయకుండా కాపాడారు. అన్ని రంగాల్లో దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. అన్ని దేశాలతో స్నేహాన్ని కొనసాగిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో నోబెల్ శాంతి బహుమతి రేసులో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది ప్రకటించే అవార్డుల్లో ప్రధాని మోడీకి నోబెల్ శాంతి బహుమతి దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇటీవల నార్వేకు చెందిన నోబెల్ అవార్డ్స్ కమిటీ భారత్ ను సందర్శించింది. నోబెల్ శాంతి బహుమతి విజేతను నిర్ణయించే ఈ కమిటీ డిప్యూటీ ఛైర్మన్ అస్లే టోజే ప్రధాని మోడీని ప్రశంసించారు. ఆయన ప్రపంచానికి చేస్తున్న సేవలను కొనియాడారు. యుద్ధాలు చేసే దేశాల చేత కూడా యుద్ధాలను ఆపించగల సత్తా ఉన్నవాడని

3వ పేజీలో...

వేధింపులపై తక్షణం స్పందించాలి

వందకు డయల్ చేస్తే తక్షణ సహాయం

హైదరాబాద్,మార్చి16(సమసమాజం): వేధింపులు, ఈవ్‌టీజింగ్ బారిన పడుతున్న వారిలో చాలామంది ఆలస్యంగా ఫిర్యాదు చేస్తుండడంతో సాక్షాలు తారుమారు అవుతున్నాయని పోలీసులు అంటున్నారు. దీంతో కేసుల దర్యాప్తులో ఆలస్యం జరుగుతోంది. తక్షణం స్పందించేలా ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచిస్తున్నారు.ఆకతాయిలు, పోకిరీలు వేధిస్తున్నప్పుడు డయల్ 100కు ఫోన్‌చేస్తే పది నిమిషాల్లో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుంటారు. ఈవ్‌టీజర్లను పట్టుకుని వెళ్తారు. గతంలో బాధితులు ఫోన్ చేయకుండా 'షి' బృందానికి ఫిర్యాదు చేస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, వృత్తివిద్య కళాశాలలు, బస్‌స్టాపులు, బస్సు లోపల, వాణిజ్య సముదాయాలు, ఉద్యానవనాలు, దేవాలయాల, మల్టీప్లెక్స్‌ల దగ్గర ఈవ్‌టీజింగ్ కొనసాగుతోంది. యువతులు, విద్యార్థినులు ద్విచక్ర వాహనాలు, కార్లలో వెళ్తుంటే వారి వెంటపడి అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. అప్పటికప్పుడే బాధితులు స్పందిస్తే పోలీసులకు సంఘటనా స్థలాల్లోనే సాక్ష్యాధారాలు లభిస్తాయి. ఆలస్యంగా ఫిర్యాదు చేస్తే ఆకతాయిలు, పోకిరీల జాడ కనిపెట్టాలి. వారు సంఘటన స్థలంలో ఉన్నట్టు సాక్ష్యాధారాలు

3వ పేజీలో...

రూ. 2,79,279 కోట్లతో రాష్ట్ర బడ్జెట్

అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థికమంత్రి

- ఆర్థిక శాఖకు రూ.72,424 కోట్లు కేటాయింపు
- గృహనిర్మాణ శాఖకు రూ.6292 కోట్లు
- వైద్య, ఆరోగ్య శాఖకు రూ.15,882 కోట్లు
- బడ్జెట్ సందర్భంగా సభలో టిడిపి ఆందోళన
- సభ్యులను సస్పెండ్ చేశాక బడ్జెట్ సమర్పణ

అమరావతి, మార్చి 16(సమసమాజం): ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గురువారం 2023-24 ఆర్థిక సంవత్సరానికి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రూ. 2,79,279 కోట్లతో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రతిపాదించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలపై వైసీపీ ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. వార్షిక బడ్జెట్‌లో భాగంగా సంక్షేమానికి పెద్ద పీట వేసింది. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా బడ్జెట్‌లో కేటాయింపులు ఉన్నాయి. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్ రూ. 2లక్షల 79వేల 279 కోట్లు కాగా.. రెవెన్యూ వ్యయం రూ.2,28,540 కోట్లు. మూలధన వ్యయం రూ.31,061కోట్లు. ఇక

3వ పేజీలో...

సంపాదకీయం

మోడీని ఢీకొనడంలో ఐక్యత మృగ్యం !

దేశంలో బిజెపికి ప్రత్యామ్నాయం సృష్టించడంలో ప్రాంతీయ పార్టీలు విఫలం అవుతూ వస్తున్నాయి. కాంగ్రెస్‌తో కలసి వెళ్లాలని కొందరు..కాంగ్రెస్ లేకుండా వెళ్లాలని మరికొందరు వాదులాడుకుంటున్నాయి. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలన్నీ టచ్‌లో ఉన్నాయని, రానున్న రోజుల్లో తామంతా కలసి కట్టుగా సాగుతామని కాంగ్రెస్ భావిస్తోంది. తనకు సమాధి కట్టాలని కాంగ్రెస్ భావిస్తే తాను మాత్రం దేశ నిర్మాణంలో ముందుకు సాగుతున్నానని మోడీ ప్రజలకు చెబుతున్నారు. ఇకపోతే వరుసగా వివిధ రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత ప్రతిపక్షాలు మోదీని ఎదుర్కొనే విషయంలో వెనక్కి తగ్గుతున్నాయనే భావించాలి. మునుపటి దూకుడును ప్రదర్శించడం లేదు. ఇడి,ఐటి దాడుల తరవాత ఒక్కో పార్టీ నైజమేమిటో..వాటి గుణగణ్యాలేంటో తెలుస్తోంది. అన్ని పార్టీలు అవినీతి మరకలను అంటించుకున్నవే. ఏ ఒక్కటి కూడా బురదపడకుండా ఉన్ పార్టీ కాదని తేలిపోయింది. ఇదే ఇప్పుడు మోడీ బలంగా మారింది. అందుకే ఇడి కేసులపై ఎదురుదాడికి దిగుతు న్నారు. లిక్కర్ స్కామ్‌లో కూరుకుపోయిన ఎమ్మెల్సీ కవిత ఇడిపై ఎదురుదాడికి దిగడం..నన్ను బెదిరి స్తోంది అనడం..ఆడవాళ్లను ఇంటికే పచ్చి విచారించాలని అనడం చూస్తుంటే..సుద్దపూస మాటలను ఎవరు కూడా నమ్మరని గుర్తించాలి. తప్పులు చేసిన వారు ఆడా మగా అయినా తప్పించుకోలేరు. ఇందిరాగాంధీ, జయలలిత, శశికల లాంటి వారంతా విచారణలకు హాజరయ్యారు. తప్పులకు శిక్షలు అనుభవించారు. ఇవన్నీ కూడా ఆయా పార్టీల్లో అవినీతి వ్యవహారాలను బయటపెడుతున్నాయి. దీంతో మోడీ సహజంగానే ఇలాంటి కేసుల ఆధారంగా ప్రాంతీయ పార్టీలను దునుమాడుతున్నారు. వాటిని మట్టుపెట్టే ప్రయత్నం లో ఉన్నారు. ఇకపోతే ఆదానీ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ ఇడిని కలిసేందుకు వెళ్లగా అందులో పలు రాజకీయ పార్టీలు ఆ గుంపులో కనిపించ లేదు. తృణమూల్ ఎందుకనో కాంగ్రెస్‌తో దూరం పెంచుకు టోంది. ఇప్పటికే కాంగ్రెస్‌ను నామరూపాలు లేకుండా చేసిన బిజెపి ప్రాంతీయ పార్టీలను నిర్మూలించడంపై ఎప్పుడో దృష్టిసారించింది. తమ అస్తిత్వం కాపాడుకోవడానికై కెసిఆర్ ఇప్పటికే పోరాటం చేపట్టారు. బిఆర్ఎస్‌తో తన పోరాటాన్ని ఉధృతం చేశారు. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలు తమ ప్రయోజ నాలను కాపాడుకోవడానికైనా కలిసికట్టుగా వస్తాయన్న భావన కనిపించడం లేదు. ఈ ఏడాది మధ్యప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోనూ ఎన్నికలు జరుగనున్నాయి. బిజెపి దూకుడును అడ్డుకోవాలంటే ముందుగా ఆ పార్టీ ప్రత్యర్థులు తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రజలపై,పాలనపై దృష్టి కేంద్రీకరించాలి. బిజెపిని ఎదుర్కోవడానికి వాటికి సమిష్టి పోరాటం అవసరం. యూపి అనుభవం నుంచి ఆయా ప్రాంతీయ పార్టీలు పాఠాలు నేర్చుకోవాలి. గత ఎనిమిది సంవత్సరాల్లో తరచూ వస్తోన్న ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడం చిన్న విషయం కాదు. మళ్లీ మళ్లీ బిజెపికి ఓటు ఎందుకులే అన్న నిరాసక్తత జనంలో రాకుండా బిజెపి చూసుకుంటోంది. ఓటింగ్‌కు వెళ్లాలి, బిజెపిని గెలిపించాలి అన్న ఒక రకమైన భావనను బిజెపి బలంగా ప్రచారం చేస్తోంది. కేవలం సామాజిక సమీకరణాలే కాకుండా,క్షేత్రస్థాయి నుంచి పనిచేసే బలమైన సంస్థాగత శక్తిని బిజెపి పటిష్టం చేసుకుంటూ పోతోంది. గోరంత అభివృద్ధిని కొండంతగా.. గోరంత పనులను కొండంతగా భూతద్దంలో చూపే ప్రయత్నాలు నిరంతరం సాగుతున్నాయి. బిజెపితో తమకేమి ఒరిగిందిలే అని సామాన్య ప్రజలు భావించకుండా నిరంతరాయంగా వారిని బిజెపి మూడ్‌లోకి తీసుకునిపచ్చే యత్నాలు సోషల్ మీడియా ద్వారా చేస్తూనే ఉన్నారు. ఈమంత్రం తెలిసినందు వల్ల వారిని లబ్దిదారులుగా గుర్తించి నిరంతరాయంగా బిజెపి నేతలు వారిపైనే దృష్టి కేంద్రీకరించారు. అన్నిటికంటే ముఖ్యమైన విషయమేమిటంటే బిజెపిలో

ఎలాంటి లుకలుకలు లేవు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే కాదు, జాతీయ, రాష్ట్ర పార్టీలు కూడా కలిసికట్టుగా పనిచేసేలా చూసుకుంటున్నారు. అలాగే నరేంద్రమోడీ తీసుకునే ప్రతి నిర్ణయాన్ని క్షేత్రస్థాయిలో సమర్థిం చేలా వాతావరణం సృష్టిస్తున్నారు. వ్యతిరేకత రాకుండా మసిపూసి మారేడుగాయ చేస్తున్నారు. అందుకే రాజకీయ క్రీడలో ప్రధానమంత్రి నరేంద్రమోదీని మించినవారు లేరని ఇటీవలి రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. ఉత్తర ప్రదేశ్ ఎన్నికల్లో సమాజ్‌వాది పార్టీ నేత అఖిలేశ్ యాదవ్ కూడా అనేక ఎత్తులు వేసినా మోదీ ఎత్తుల ముందు ఫలించలేదు. యూపిలో అఖిలేశ్ యాదవ్ ఎత్తుగడలను ఎదుర్కోవడం బిజెపికి పెద్దగా కష్టం కాలేదు. ఎందుకంటే ఎన్నికల సమీకరణాల్లో వారు ఆరితేరారు.ఎంత కష్టపడ్డప్పటికీ ఉత్తరప్రదేశ్ వ్యాప్తంగా సమాజ్‌వాది పార్టీ ప్రభావం చూపలేదన్న విషయం స్పష్టమైంది. నరేంద్రమోదీ, అమిత్‌షాలు ఎన్నికల వ్యూహంలో దిట్టలు. కనుక ప్రాంతీయ పార్టీలు ప్రజల మనసులు గెల్చుకుని కలసి కట్టుగా ముందుకు వెళతారన్న ఆశలు కానరావడం లేదు. బిఆర్ఎస్‌తో కెసిఆర్ ఇంకా అడుగులు వేయడం లేదు. కూతురు కవిత ఇడి కేసులో ఇరుక్కోవడం ఇప్పుడు ఆయనకు పెద్ద తలనొప్పిగా మారింది. అందుకే తెలంగాణలో మళ్లీ అధికారం లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. బిజెపిని, వ్యక్తిగతం గా మోడీని టార్గెట్ చేస్తున్నారు. కెసిఆర్ కూడా ప్రాంతీయ పార్టీల నేతలతో కలుస్తున్నా పెద్దగా ప్రభావం కానరావడం లేదు. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీల కలయిక అన్నది ఎండమావి అని చెప్పక తప్పదు. అలాగే కాంగ్రెస్ కూడా పెద్దన్న తరహా పాత్ర పోషించడంలో విఫలం అవుతోంది. ఈ క్రమంలో మోడీని ఢీకొనే విషయంలో పలు పార్టీల్లో ఐక్యత కానరావడం లేదు. అంతేగాకుండా అది సాధ్యం కాదని కూడా తేలిపోయింది.

పృథ్వీరాజ్ గోసుకొండ
ఎడిటర్

హస్తినాలో హై డ్రామా

(మొదటి పేజీ తరువాయి) నేపథ్యంలోనే ఢిల్లీలో నేటి ఉదయం నుంచే తీవ్ర ఉత్కంఠ నెలకొంది. నెల 11న కవిత తొలి విచారణకు హాజరైన సందర్భంలో కూడా ఇంతటి ఉత్కంఠ నెలకొన్నది లేదు. గురువారం ఉదయం నుంచి కూడా ఢిల్లీలో హైడ్రామా నడుస్తోంది. తొలుత ఉదయం 10 గంటలకు కవిత మీడియా ముందుకు రానుందంటూ వార్త ఒకటి బయటకు వచ్చింది. ఆ తరువాత అది కాస్తా.. 10:30 కు మారింది. కానీ అది కూడా లేదు. ఇంతవరకూ ఆమె కేసీఆర్ నివాసం నుంచి బయటకు వచ్చిందే లేదు. 11 గంటలకు ఈడీ ఎదుట హాజరు కావాల్సి ఉన్నా బయటకు రాలేదు. అసలు కవిత ఈడీ విచారణకు హాజరవుతారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ నివాసంలో కవిత.. మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు తదితరులతో పాటు న్యాయ నిపుణులతో భేటీ అయినట్టు సమాచారం. అనంతరం 11:30 సమయంలో ఈడీ కోరిన సమాచారాన్ని సీనియర్ న్యాయవాది, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సోమా భరత్‌తో ఈడీ అడిగిన సమాచారాన్ని పంపించారు. తన అనారోగ్య కారణాలతో పాటు సుప్రీంకోర్టులో పిటిషన్ పెండింగ్‌లో ఉన్నందున తాను విచారణకు హాజరు కాలేనని తెలిపారు. ఎమ్మెల్సీ కవిత , బీఆర్ఎస్ పై కేంద్రం కక్ష కట్టిందని ఆమె లాయర్ సోమా భరత్ మీడియాకు వెల్లడించారు. ఈడీ కోరిన సమాచారాన్ని సీనియర్ న్యాయవాది, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సోమా భరత్‌తో పంపించారు. తన అనారోగ్య కారణాలతో పాటు సుప్రీంకోర్టులో పిటిషన్ పెండింగ్‌లో ఉన్నందున తాను విచారణకు హాజరు కాలేనని తెలిపారు. కానీ ఈడీ మాత్రం కవిత వినతిని తోసిపుచ్చింది. ఈడీ విచారణకు రావాల్సిందేనని తేల్చి చెప్పింది. దీంతో కవిత తదుపరి స్టెప్ ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఈడీకి కవిత లేఖను అందజేసిన అనంతరం ఆమె లాయర్ సోమా భరత్ మీడియాతో మాట్లాడుతూ.. కవిత తరపున ఈడీకి కొన్ని డాక్యుమెంట్లు ఇచ్చామన్నారు. ఈడీ కోరిన డాక్యుమెంట్స్ అన్నీ ఇచ్చినట్టు తెలిపారు. కవితపై కేంద్రం కక్షపూరితంగా తప్పుడు కేసులు పెట్టిందన్నారు. సీఆర్పీసీ ప్రకారం, మనీలాండరింగ్ యాక్ట్ 50 ప్రకారం.. మహిళలను ఇంటి దగ్గరే ప్రశ్నించాలన్నారు. 6 గంటల్లోపే విచారణ జరపాలన్న నిబంధన ఉందన్నారు. మహిళల హక్కులను కేంద్రం ఉల్లంఘిస్తోందన్నారు. ఇంటి దగ్గర ప్రశ్నించాలన్న కవిత విజ్ఞప్తిని ఈడీ తిరస్కరించిందన్నారు. చట్ట ప్రకారం ఇంటి దగ్గరే విచారణ జరపాలన్నారు. ఈడీ ఎలాంటి నోటీసు, డేట్స్ ఇవ్వలేదని కవిత లాయర్ భరత్ వెల్లడించారు. ఎమ్మెల్సీ కవితను.. ఆమె ఇంటికొచ్చి విచారించాలని.. సీఆర్పీసీ, మనీ లాండరింగ్ సెక్షన్ 15 కింద మహిళలను ఇంటికొచ్చి విచారించొచ్చని.. ఆ నిబంధన కిందే ఈడీ అధికారులకు డాక్యుమెంట్లు సమర్పించినట్లు లాయర్ సోమ భరత్ తెలిపారు. ఈ విషయంపైనే సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేశామని.. మార్చి 24వ తేదీ విచారణకు వస్తుందని.. కోర్టు చెప్పినట్లు నడుచుకుంటాం అన్నారు. గత విచారణలో ఈడీ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని.. సెల్ ఫోన్ బలవంతంగా తీసుకున్నారని లాయర్ ఆరోపించారు. మనీలాండరింగ్ కేసులో సెక్షన్ 15 కింద మహిళలు, 15 ఏళ్లలోపు పిల్లలను ఇంటికొచ్చి విచారించాల్సి ఉందని.. అదే విధంగా సాయంత్రం ఆరు గంటలలోపు విచారణ పూర్తి చేయాలని.. గత విచారణలో రాత్రి 8 గంటల 30 నిమిషాల వరకు ఆఫీసులోనే ఉంచుకోవటం ఏంటని ప్రశ్నించారు. ఈడీ అధికారుల విచారణ తీరు బాగోలేదన్నారు. మహిళగా తమకు ఉన్న హక్కులను కవిత ఉపయోగించుకుంటున్నారని.. హక్కులను ఉల్లఘించటాన్ని ప్రశ్నిస్తున్నారని చెప్పుకొచ్చారు లాయర్ సోమ భరత్. అనారోగ్యంతో విచారణకు హాజరుకాలేదని వస్తున్న వార్తల్లో నిజం లేదని వివరణ ఇచ్చారు. కవిత తరపున కొన్ని డాక్యుమెంట్లను ఈడీ అధికారులకు సమర్పించామని.. వివరించారు. సుప్రీంకోర్టులో పిటీషన్ పై విచారణ మార్చి 24వ తేదీ జరుగుతుందని.. కోర్టు తీర్పును అనుగుణంగా నడుచుకుంటామని కవిత లాయర్ తెలిపారు.

పేపర్ లీకులో అధికార పార్టీ నేతలు

(మొదటి పేజీ తరువాయి) వ్యక్తం చేశారు.కేటీఆర్ మంత్రిగా ఇంచార్జ్ తీసుకున్నవన్నీ ఫెయిల్ అయ్యాయని మండిపడ్డారు. ధరణి స్కాం, పోయిన ఏడాది జరిగిన ఇంటర్ బోర్డు ఎగ్జామ్స్, ఇప్పుడు జరిగిన టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ వ్యవహారం కూడా కేటీఆర్ ఐటీ శాఖ కనుసన్నల్లోనే జరిగాయని మండిపడ్డారు. ఇవన్నీ జరుగుతున్నా కేటీఆర్ పై సీఎం కేసీఆర్ స్పందించక పోవడం హాస్యాస్పదం అని బండి అన్నారు. పనులు చేయరనివాడు మంత్రిగా రాష్ట్రంలో సీఎం, కేటీఆర్, కవితకు ఒక రూల్, మిగిలిన వాళ్లందరికీ ఒక రూల్ నడుస్తుందని విమర్శించారు. వీటన్నింటినీ వదిలిపెట్టి న్యాయం కోసం ఆందోళన చేసినవాళ్లను నాన్ బెయిలబుల్ వారెంట్ లేకుండా అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే పేపర్ లీక్ కు కారణమైనవాళ్లను సిట్టింగ్ జడ్జిలతో విచారణ జరిపించాలని తెలిపారు.

నోబెల్ శాంతి రేసులో ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి) పేర్కొన్నారు. మోడీ లాంటి శక్తివంతమైన నేతకు ప్రపంచ దేశాల మధ్య శాంతి నెలకొల్పే సామర్థ్యం ఉందని కితాబిచ్చారు. మోడీ లాంటి నేత శాంతిని పెంచడంలో కీలక పాత్ర పోషించగలరని నమ్ముతున్నట్లు అస్సే టోజే వెల్లడించారు. మోడీ విధానాల వల్ల భారత్ సుసంపన్నమైన, శక్తిమంతమైన దేశంగా మారుతోందని అస్సే అన్నారు. ప్రపంచాన్ని నడపగల గొప్ప అర్హత ఉన్న నాయకుడైన ప్రధాని మోడీ.. ఈ ఏడాది అక్టోబర్ లో ప్రకటించే నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకుంటే అది చారిత్రాత్మకం అవుతుందని చెప్పారు.

వేధింపులపై తక్షణం స్పందించాలి

(మొదటి పేజీ తరువాయి) సేకరించాలి, దీంతోపాటు మళ్లీ విచారణ పక్రియ మొదలు పెట్టాలంటే రెండు, మూడు రోజులు పడుతుందని 'షి'బృందం బాధ్యులు తెలిపారు. కాలనీలు, జనసంచారం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వెళ్తుంటే ద్విచక్ర వాహనాలపై వేగంగా వారిపైకి దూసుకొచ్చేలా చేసి భయపెడుతున్నారు. బస్‌స్టాపుల్లో బస్సు ఎక్కే మహిళలు, యువతులను అనుసరించి వారి శరీరాలను తాకేందుకు ప్రయత్నిస్తున్నారు. కొందరు యువకులైతే బస్సుల్లో పరోక్షంగా యువతులను ఉద్దేశించి బూతులు మాట్లాడుతున్నారు

రూ. 2,79,279 కోట్లతో రాష్ట్ర బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి) బడ్జెట్‌లో సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేసిన ప్రభుత్వం భారీగా కేటాయింపులు చేసింది. అయితే బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న సమయంలో టీడీపీ సభ్యులు ఆందోళనకు దిగడంతో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిబడ్జెట్ ప్రసంగాన్ని మధ్యలోనే నిలిపివేశారు. ఈ సమయంలో ఏపీ సీఎం వైఎస్ జగన్ జోక్యం చేసుకున్నారు. రాష్ట్ర ప్రజలంతా టీడీపీ సభ్యుల వైఖరిని చూస్తున్నారని సీఎం జగన్ చెప్పారు. బడ్జెట్ ప్రసంగానికి టీడీపీ సభ్యులు అడ్డుపడడం సరికాదన్నారు. టీడీపీ సభ్యులను బయటకు పంపి సభ సజావుగా జరిగేలా చూడాలని సీఎం జగన్ స్పీకర్ తమ్మినేని సీతారాంను కోరారు. ఆ తర్వాత కూడా టీడీపీ సభ్యులను కూర్చోవాలని స్పీకర్ కోరారు. సభలో ఉండడం ఇష్టం లేకపోతే వాకౌట్ చేయాలని టీడీపీ సభ్యులకు స్పీకర్ సూచించారు. ఈ సమయంలో ఏపీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి టీడీపీ ఎమ్మెల్యేలను సభ నుండి సస్పెండ్ చేస్తూ తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. ఈ తీర్మానాన్ని సభ ఆమోదించింది. ఆ తర్వాత మంత్రి బుగ్గన తన బడ్జెట్ ప్రసంగాన్ని కొనసాగించారు. ఆర్థికమంత్రి బుగ్గన బడ్జెట్ కేటాయింపులు ఇలా ఉన్నాయి. ఆర్థిక శాఖకు రూ.72,424 కోట్లు కేటాయించారు. వైద్య, ఆరోగ్య శాఖకు రూ.15,882 కోట్లు, వ్యవసాయ రంగానికి రూ.11,589 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.1787 కోట్లు, బీసీ సంక్షేమ శాఖకు రూ.23,509 కోట్లు, పర్యావరణానికి రూ.685 కోట్లు, జీఏడీకి రూ.1418 కోట్లు, హోంశాఖకు రూ.8206 కోట్లు, గృహనిర్మాణ శాఖకు రూ.6292 కోట్లుగ్రామ,వార్డు సచివాలయాలకు రూ.3858 కోట్లు,నీటిపారుదల రంగానికి రూ.11,908 కోట్లు, పరిశ్రమలు, వాణిజ్యం రూ.2602 కోట్లు, మౌలిక వసతులు, పెట్టుబడులకు రూ.1295 కోట్లు,కార్మిక శాఖకు రూ.796 కోట్లు, ఐటీ శాఖకు రూ.215 కోట్లు, న్యాయశాఖకు రూ.1058 కోట్లు, అసెంబ్లీ, సెక్రటేరియట్ రూ.111 కోట్లు, పట్టణాభివృద్ధికి రూ.9381 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి రూ.2240 కోట్లు కేటాయింపులు చేశారు. ముందుగా పోతన పద్యంతో బడ్జెట్ ప్రసంగాన్ని మంత్రి మొదలుపెట్టారు. బడ్జెట్ రూపకల్పనలో భాగ్యస్వాములకు కృతజ్ఞతలు తెలియజేశారు. టీడీపీ సభ్యుల నిరసన ధ్వనుల మధ్యే మంత్రి బుగ్గన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. దీంతో టీడీపీ సభ్యుల తీరుపై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యుల సభా కార్యకలాపాలను టీడీపీ సభ్యులు అడ్డుకోవడం సరికాదని స్పీకర్ అన్నారు. దేశం సభ్యుల నినాదాలతో అసెంబ్లీ హోరెత్తింది. టీడీపీ ఉద్దేశపూర్వకంగానే అసెంబ్లీని అడ్డుకుంటున్నారని మంత్రి బుగ్గన అన్నారు. అసెంబ్లీ సంప్రదాయాలను పాటించాలన్నారు. చివరకు టీడీపీ సభ్యులను సస్పెండ్ చేస్తూ బుగ్గన తీర్మానం చేయగా.. అందుకు స్పీకర్ ఆమోదం తెలిపారు. సభ నుంచి 14 మంది సభ్యులను ఒకరోజు పాటు సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే తమను సస్పెండ్ చేయడంపై టీడీపీ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపోతే సచివాలయంలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన భేటీ అయిన రాష్ట్ర క్యాబినెట్ వార్షిక బడ్జెట్ 2023-24కు ఆమోదం తెలిపింది. అనంతరం ఉదయం 10 గంటలకు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి బడ్జెట్‌ను సభలో ప్రవేశ పెట్టారు. అంతకు ముందు అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు సీఎం వైఎస్ జగన్. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, చీఫ్ సెక్రటరీ డాక్టర్ కేఎస్. జవహర్ రెడ్డి పాల్గొన్నారు.

కవిత ఇడి కేసులో ఇరు పార్టీల డ్రామా

(మొదటి పేజీ తరువాయి) అధ్యక్షుడు రేవంత్ రెడ్డి. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా నిజామాబాద్ జిల్లా భీంగల్ లోని లింబాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం చేసుకున్నారు రేవంత్ రెడ్డి. చారిత్రక లింబాద్రి లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ తల్లికి బంధ విముక్తి కలిగించేందుకే ఈ పాదయాత్ర చేస్తున్నానని తెలిపారు. నరసింహస్వామి సాక్షిగా నేను ప్రశ్నిస్తున్నా..తెలంగాణ వచ్చినా ఇక్కడి రైతులను ప్రభుత్వం ఆదుకుందా అని అడిగారు. కేసీఆర్ కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు వచ్చాయి. కానీ తెలంగాణలో నిరుద్యోగుల జీవితాల్లో మాత్రం మార్పు రాలేదని మండిపడ్డారు. తెలంగాణ వచ్చినా ప్రజల కష్టాలు తీరలేదన్న రేవంత్..పోరాటంలో, పట్టుదలలో, పౌరుషంలో నిజామాబాద్ రైతులు హర్యానా రైతులకు తక్కువేం కాదన్నారు. కేసీఆర్ కుడి భుజం అని చెప్పుకునే మంత్రి ప్రశాంత్ రెడ్డిని అడుగుతున్నా..ఈ ప్రాంతంలో చెరుకు పరిశ్రమను ఎందుకు మూసివేశారు..ఎందుకు ఇక్కడి రైతులను ఆదుకోవడంలేదని నిలదీశారు. తెలంగాణ రాష్ట్రంలో మార్పు రావాల్సిన అవసరం లేదా.. లేదా.. చైతన్యం కలిగిన రైతులు ఒక్కసారి ఆలోచన చేయండి అని రేవంత్ రెడ్డి కోరారు. సుదర్శన్ రెడ్డి, మండవ లాంటి గొప్ప నాయకులు ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా ఉండి ఈ ప్రాంతం గౌరవాన్ని పెంచారు..కానీ ఇప్పుడున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఈ జిల్లా పరువు తీస్తున్నారని ఆరోపించారు. ఇక్కడ ఏ దోపిడీ చూసినా మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు గణేశ్‌ఖి, జీవన్ రెడ్డిపేర్లే వినిపిస్తున్నాయన్నారు. ఇసుక దోపిడీ చేస్తూ కోట్లు సంపాదిస్తున్నారని ఆరోపించిన రేవంత్ రెడ్డి..ఇంత దారుణమైన పరిస్థితి గతంలో ఎప్పుడూ లేదవన్నారు.

హైదరాబాద్ నగరాన్ని కమ్మేసిన మబ్బు

ఉరుములతో కూడిన చిరుజల్లులు

చల్లగా మారిన నగర వాతావరణం

పలు ప్రాంతాల్లో ఉరుములతో కూడిన జల్లులు

హైదరాబాద్, మార్చి 16 (సమసమాజం): హైదరాబాద్ నగరంలోచల్లని వాతావరణం ఏర్పడింది. గురువారం ఉదయం నుంచే ఆకాశం మేఘావృతమైంది. భాగ్యనగరాన్ని కారుమబ్బులు కమ్మేశాయి. ఇక మధ్యాహ్నం 2 గంటల సమయంలో నగరంలోని పలు ప్రాంతాల్లో చిరుజల్లులు కురిశాయి. ఉరుములతో కూడిన వర్షం పడుతోంది. దీంతో నగరంలో చల్లని గాలులు వీచాయి. ఉదయం అక్కడక్కడ సూర్యుడు కనిపించి సప్పటికీ, కాసేపటికే మళ్లీ మబ్బులు కమ్మేశాయి. ఇక మధ్యాహ్నం 2 గంటల సమయంలో నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఉరుములతో కూడిన వర్షం పడింది. మొత్తంగా వర్షం కురియడంతో ఏర్పడిన చల్లదనంతో నగరవాసులు చిల్ అయ్యారు. వికారాబాద్, సంగగారెడ్డి జిల్లాల్లో పలు చోట్ల వడగండ్ల వర్షం కురిసింది. వాసల నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు అప్రమత్తమయ్యారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రాబోయే ఐదు రోజుల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన ఓ మెస్తరు వానలు కురిసే అవకాశమున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించిన సంగతి తెలిసిందే. రాబోయే 48 గంటల్లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై, సాయంత్రం లేదా రాత్రి సమయాల్లో తేలికపాటి నుంచి మోస్తరు లేదా ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని బుధవారం వెల్లడించింది. జార్ఖండ్ నుంచి ఛత్తీస్‌గఢ్ మీదుగా తెలంగాణ వరకు ఉన్న ద్రోణి బుధవారం ఒడిశా వైపు కదిలిందని, తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి రాష్ట్రం వైపు గాలులు వీస్తున్నాయని, వీటి ప్రభావంతో వానలు పడుతాయని వివరించింది. రాష్ట్రంలోని పలు జిల్లాలకు వచ్చే ఐదు రోజులు యెల్లో హెచ్చరిక జారీ చేసింది. గురువారం నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, యాదాద్రి-భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు, వడగండ్లతో కూడిన వర్షాలు కురిసాయి. శుక్ర, శని, ఆదివారాల్లో కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, యాదాద్రి- భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు, వడగండ్లతో కూడిన వర్షాలు కురిసే అవకాశమున్నట్టు వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని అధికారులు వివరించారు.

కవితను అరెస్ట్ చేస్తే వరంగల్ భగ్గుమంటది

బిఆర్ఎస్ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ హెచ్చరిక

వరంగల్,మార్చి16(సమసమాజం): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ను నేడు అరెస్ట్ చేస్తారంటూ వస్తున్న వార్తలను ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ తీవ్రంగా ఖండించారు. కవితను అరెస్ట్ చేస్తే వరంగల్ భగ్గుమంటుందని హెచ్చరించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్యుహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ బీజేపీ జేబు సంస్థలుగా మారాయని విమర్శలు గుప్పించారు. దేశ సంపదను దోచుకుంటున్న అంబానీ, అదానీలపై ఈడీ, సీబీఐ, ఐటీ దాడులు చేయాలన్నారు. మహిళా రిజర్వేషన్ కోసం పోరాడుతున్న ఎమ్మెల్సీ కవితను ఈడీతో బెదిరిస్తున్నారని ఆరోపించారు. కవితను ఇబ్బందిపెడితే దేశప్రజలు తిరగబడతారన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే చాలు జేబసంస్థలను ఉసిగొల్పుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలవికాస లాంటి స్వచ్ఛంద సంస్థలపై కూడా రైడ్స్ చేయించటం బాధాకరమన్నారు. రైతు సమస్యలపై ఉద్యమం చేస్తుంటే.. రైతులను ఉగ్రవాదులుగా, దేశద్రోహులుగా చిత్రీకరిస్తున్నారని అన్నారు. ఈనెల 23న హనుమకొండలో మంత్రి కేటీఆర్ పర్యటించనున్నట్లు వినయ్ భాస్కర్ పేర్కొన్నారు.

ఢిల్లీలో దారుణ ఘటన

ఉద్యోగానికి వెళ్లకుండా కోడలిని మోదిన మామ

న్యూఢిల్లీ,మార్చి16(సమసమాజం):ఢిల్లీలో దారుణం జరిగింది. తన భర్తకు బానటగా ఉండాలనుకున్న ఓ మహిళను ఆమె మామ ఇటుక రాయితో తల పగలకొట్టాడు. ఈ ఘటనలో మహిళకు తీవ్రగాయలయ్యాయి. ఢిల్లీలో ప్రవీణ్ కుమార్, కాజల్ దంపతులు నివాసం ఉంటున్నారు. వీరితో పాటుగా ప్రవీణ్ తల్లిదండ్రులు కూడా అక్కడే ఉంటున్నారు. అయితే ప్రవీణ్ ఒక్కడే జాబ్ చేసి కుటుంబాన్ని పోషించడం చూడలేకపోయిన కాజల్.. తన భర్తకు అండగా నిలవాలనుకుంది. అయితే ఆమె తీసుకున్న ఈ నిర్ణయం ఆమె మామకు నచ్చలేదు. అతను వద్దని ఎంత చెప్పిన కాజల్ వినిపించుకోలేదు. ఇంటర్వ్యూ కోసం వెళ్తున్న కాజల్ ను అడ్డుకున్నాడు. కాజల్ అతని నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించింది, దీంతో పక్కనే ఉన్న ఇటుకతో ఆమెను వెంబడించి మరి బలంగా బాదాడు. దీంతో కాజల్ కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రవీణ్ ఆమెను సంజయ్ గాంధీ ఆసుపత్రికి తరలించాడు. ఆమెకు 17 కుట్లు పడ్డాయి. ఫరీదాబాద్‌లో ఉంటున్న కాజల్ తల్లి

నాలుగేళ్ల చిన్నారిపై మృగాడి అఘాయిత్యం

నీలోఫర్‌కు తరలింపు..విషమంగా ఉందన్న వైద్యులు

హైదరాబాద్,మార్చి16(సమసమాజం): ఇటీవలి కాలంలో అమ్మాయిలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. పసికందులను కూడా కామాంధులు వదలడం లేదు. తాజాగా ఓ చిన్నారిపై అఘాయిత్యం ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. శంషాబాద్‌లో ఈ దారుణం చోటు చేసుకుంది. 4 ఏళ్ల చిన్నారిపై అతి దారుణంగా అత్యాచారం జరిగింది. పాపను స్థానికులు హుటాహుటిన నీలోఫర్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. వెంటనే నీలోఫర్‌లో వైద్యులు పాపకు సర్జరీ చేశారు. పాప పరిస్థితి విషమంగా మారింది. శంషాబాద్ ఫ్లై ఓవర్ లేబర్ క్యాంప్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. చిన్నారి తల్లిదండ్రులు బెంగళూరు నుంచి ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చినట్టుగా పోలీసులు చెబుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు వెంకటయ్యను అరెస్ట్ చేశారు.

మోడీ, అదానీ మధ్య ఉన్న సంబంధాలేంటి?

ఎందుకు దీనిపై మోడీ స్పందించడం లేదు

పార్లమెంటులో ఎందుకు మాట్లాడనీయరు

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ రాహుల్

న్యూఢిల్లీ,మార్చి16(సమసమాజం): ప్రధాని నరేంద్ర మోడీ, ప్రముఖ వ్యాపారవేత్త అదానీ మధ్య ఉన్న సంబంధాలేంటని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి ప్రశ్నించారు. తాను ప్రశ్నలు మాత్రమే లేవనెత్తానని, సమాధానం చెప్పాల్సిన కేంద్ర ప్రభుత్వం ఎందుకు తప్పించుకుంటోందన్నారు. అదానీ విషయంలో కేంద్రం ఎందుకు మౌనం పాటిస్తోందన్నారు. షెల్ కంపెనీల్లో ఉన్న పెట్టుబడులు ఎవరివి..? అని ప్రశ్నించారు. అదానీ కంపెనీలపై అమెరికా షార్ట్ సెల్లింగ్ సంస్థ హిండెన్‌బర్గ్ రిపోర్టుపై ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసనలు చేస్తున్నా.. ఎందుకు విచారణ చేయడం లేదన్నారు. పార్లమెంటు ఎంపీగా సభలో మాట్లాడే హక్కు తనకు లేదా..? అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. సభలో మాట్లాడకుండా తనను ఎందుకు అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. అదానీ ఇష్యూను ప్రశ్నిస్తున్నందుకే సభలో తనకు మైక్ ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా లోక్ సభ స్పీకర్ పక్షపాత ధోరణి వీడాలని కోరారు. తాను సభలోకి వస్తున్న ఒక్క నిమిషం ముందు సభను వాయిదా వేశారని రాహుల్ చెప్పారు. తాను దేశానికి వ్యతిరేకంగా ఎలాంటి ప్రసంగం చేయలేదని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ గురువారం స్పష్టం చేశారు. పార్లమెంటుకు హాజరయ్యే మార్గంలో ఆయన మీడియాతో మాట్లాడారు. విదేశాల్లో భారత ప్రతిష్టను దెబ్బతీసేలా రాహుల్ వ్యాఖ్యానించారని, ఆయన క్షమాపణలు చెప్పాలంటూ ఉభయసభల్లోనూ కిరణ్ రిజిజు, పీయూష్‌గోయల్ సహా పలువురు కేంద్ర మంత్రులు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. బిజెపి ఆరోపణలను రాహుల్ గాంధీ ఖండించారు. తాను దేశానికి వ్యతిరేకంగా ఎక్కడ ఎలాంటి ప్రసంగం చేయలేదని అన్నారు. ఒకవేళ తనను అనుమతిస్తే సభలో మాట్లాడతానని, అవకాశం ఇవ్వకపోతే పార్లమెంట్ బయట మాట్లాడతానని రాహుల్ పేర్కొన్నారు.

కవితకు మరోసారి ఈడీ నోటీసులు

20న హాజరు కావాలని ఆదేశాలు

మాగుంటకు మరోమారు ఇడి నోటీసులు

పిళ్లై కస్టడీ మరో మూడు రోజులు పొడిగింపు

న్యూఢిల్లీ,మార్చి16(సమసమాజం): ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరోసారి ఈడీ నోటీసులు పంపింది. 20న విచారణకు రావాలని కవితకు ఈడీ నోటీసులు ఇచ్చింది. ఈ క్రమంలో పిళ్లై కస్టడీ మరో మూడురోజులు పొడిగించారు. అలాగే ఎపికి చెందిన ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డికిమరోమారు ఇడి నోటీసులు జారీ చేసింది. ఇకపోతే ఈనెల 24న సుప్రీం కోర్టులో కవిత పిటిషన్ విచారణకు రానుంది. కానీ సుప్రీం విచారణకు ముందే కవిత ఈడీ ముందు హాజరుకావాలని నోటీసుల్లో వెల్లడించింది. కవిత ముందు ప్రస్తుతం మూడు ఆప్షన్లు ఉన్నాయి. మార్చి 20న ఈడీ విచారణకు హాజరుకావడం, ఈడీ సమన్లపై సుప్రీం కోర్టులో స్టే కోరడం, ముందస్తు బెయిల్ కు వెళ్లడం అని నిపుణులు చెబుతున్నారు. మార్చి 16న రామచంద్ర పిళ్లెని రౌస్ ఎవెన్యూ కోర్టులో ఈడీ హాజరుపర్చింది. రామచంద్రపి÷-లై కస్టడీ పొడిగించాలని ఈడీ కోర్టును కొరింది. ఈమేరకు పిళ్లెకు ఈ నెల 20 వరకు కస్టడీ పొడిగించింది. కవితతో కలిసి విచారించాలి.. అయితే కవిత ఇవాళ విచారణకు హాజరుకాలేదని ఈడీ తెలిపింది. అందర్ని కలిసి విచారిస్తే ఎలా అని స్పెషల్ కోర్టు ధర్మాసనం ఈడీని ప్రశ్నించింది. లిక్కర్ కేసులో కవిత అనుమానితు రాలని ఈడీ కోర్టుకు తెలిపింది. కవితను పిళ్లెతో కలిపి విచారించాలని ఈడీ కోర్టును కోరింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డికి ఈడీ మరోసారి నోటీసులిచ్చింది. 18న విచారణకు రావాలని ఈడీ ఆదేశించింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ సౌత్ గ్రూప్ లో మాగుంట కీలక వ్యక్తిగా భావిస్తూ విచారణకు రావాలని కొరినట్లుగా తెలుస్తోంది. కాగా ఇదే కేసులో మాగుంట శ్రీనివాసుల రెడ్డి కొడుకు మాగుంట రాఘవను ఈడీ అరెస్ట్ చేసింది. ప్రస్తుతం ఆయన తీహార్ జైలులో ఉన్నాడు. కస్టడీ ముగియడంతో 16న రామచంద్ర పిళ్లెని రౌస్ ఎవెన్యూ కోర్టులో ఈడీ హాజరు పర్చింది. రామచంద్రపి÷-లై కస్టడీ పొడిగించాలని ఈడీ కోర్టును కొరింది. కవితతో కలిసి విచారించాలి.. అయితే కవిత విచారణకు హాజరుకాలేదని ఈడీ తెలిపింది.

ఎస్వీబీసీ ట్రస్ట్‌కు రూ.11లక్షలు విరాళం

తిరుమల,మార్చి16(సమసమాజం): మహారాష్ట్ర కు చెందిన సునీత లఖన్ కుమార్ అగర్వాల్ గురువారం ఎస్వీబీసీ ట్రస్ట్ కు రూ. 11 లక్షలు విరాళం అందించారు. ఎస్వీబీసీ కార్యాలయంలో చైర్మన్ సాయికృష్ణ యాచేంద్ర, సీఈవో షణ్ముఖ్ కుమార్ కు దాత ప్రతినిధులు రాఘవేంద్ర, బాలసుదర్శన్ రెడ్డి ఈ మేరకు డీడీని అందజేశారు. తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. స్వామివారి దర్శనం కోసం నేరుగా కంపార్ట్‌మెంట్‌లోకి కాకుండా నేరుగా క్యూలైన్ల ద్వారా భక్తులకు పంపిస్తున్నామని టీటీడీ అధికారులు(బిబిట నౌతిఇతిజిబె) వెల్లడించారు. టోకెన్లు లేని భక్తులకు ఆరు నుంచి 8 గంటల్లో దర్శనం కలుగుతుందని వివరించారు. నిన్న స్వామివారిని 63,535 మంది భక్తులు

స్వామివారిని దర్శించుకోగా 24,349 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయంరూ. 3.96 కోట్లు వచ్చిందని తెలిపారు

రంజాన్‌కు విస్తృతంగా ఏర్పాట్లు

అధికారులతో సమీక్షించిన మంత్రులు

హైదరాబాద్,మార్చి16(సమసమాజం): ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకొనే రంజాన్కు ప్రభుత్వ పరంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామని రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. గురువారం మాసాబ్ ట్యాంక్‌లోని తన కార్యాలయంలో హోంమంత్రి మహమూద్ అలీ, వివిధ శాఖల అధికారులతో కలిసి రంజాన్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణరాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని పండుగలను ప్రజలు సంతోషంగా జరుపుకుంటున్నారు. సీఎం కేసీఆర్ఆదేశాల మేరకు అన్ని పండుగల నిర్వహణకు ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తుందని చెప్పారు. అందులో భాగంగానే ప్రతి సంవత్సరం రంజాన్‌కు ముస్లీం సోదరులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఈ సంవత్సరం కూడా రంజాన్‌కు అన్ని ఏర్పాట్లను చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రంజాన్ నేపథ్యంలో నెల

రోజులపాటు ఉపవాసదీక్షలు చేపడతారని తెలిపారు. మసీదుల వద్ద రోడ్ల మరమ్మతులు, పరిసరాల పరిశుభ్రత, లైటింగ్ వంటి అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆటంకాలు లేకుండా నీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. కొన్ని మసీదుల వద్ద వీధి కుక్కల బెడద ఉందని, స్పెషల్ డ్రైవ్ చేపట్టి కుక్కలను తరలించి సమస్యను పరిష్కరించాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. రంజాన్ ముగిసే వరకు ప్రతి రోజు మసీదులలో ఇఫ్తార్ విందులు నిర్వహిస్తుంటారని, వ్యర్థాలను వేసేందుకు ప్రత్యేక డస్ట్ బిన్‌లను ఏర్పాటు చేయాలని, ఆ వ్యర్థాలను తరలించే విధంగా పర్యవేక్షణ జరపాలని శానిటేషన్ అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మసి ఉల్లాఖాన్, హజ్ కమిటీ చైర్మన్ సలీం, వక్ఫ్ బోర్డ్ సీఈవో ఖాజా మైనోద్దిన్‌తో పాటు జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్, శానిటేషన్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు తీపి కబురు

30శాతం మేర మెస్ ఛార్జీలు పెంపు

కరీంనగర్,మార్చి16(సమసమాజం): విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నది. హాస్టళ్లలో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులకు సర్కారు తీపి కబురందించింది. ప్రతినెలా చెల్లించే మెస్ చార్జీలను 30 శాతానికి పైగా పెంచాలని నిర్ణయించింది. ఇప్పటికే ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. కరీంనగర్ జిల్లాలోని ఐదు వేల మందికి లబ్ది చేకూరనుండగా విద్యార్థి లోకం హర్షం వ్యక్తం చేస్తున్నది.పేద విద్యార్థులకు మెరుగైన విద్యనందించేందుకు విరివిగా నిధులు వెచ్చిస్తున్నది. ఈ దిశగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే లక్ష్యంతో 30 శాతానికి పైగా మెస్ చార్జీలను పంపించాలని నిర్ణయించింది. ఈ మేరకు జిల్లాల నుంచి ప్రతిపాదనలు పంపాలంటూ ఆదేశించగా, అధికారులు యుద్ధప్రాతిపదికన నిద్దం చేసి పంపించారు. జిల్లావ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో చదువుతున్న 6వేల మందికి పైగా విద్యార్థులకు లబ్ది చేకూరనున్నది. ఐదేళ్ల క్రితం పెంచిన మెస్‌చార్జీలతో విద్యార్థులు ఇక్కట్లు పడుతున్న విషయాన్ని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం భోజన చెల్లింపులు పెంచేందుకు కసరత్తు చేపట్టినట్లు తెలుస్తోంది. పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు నెలకు 2 వేలు, ప్రీమెట్రిక్ వారికి నెలకు 1,500 చొప్పున అందించేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల జిల్లా స్థాయి అధికారులు ఉమ్మడిగా ప్రతిపాదనలు రూపొందించి, అందజేయాలంటూ చేసిన సూచనతో జిల్లా నుంచి ఇప్పటికే పంపినట్లు అధికార వర్గాల సమాచారం. ఉమ్మడి రాష్ట్రంలో 750 నుంచి 1,050 వరకు ఉన్న మొత్తాన్ని 2017-18లో 950 నుంచి 1,500కు రాష్ట్ర ప్రభు త్వం పెంచింది. తరగతుల వారిగా ఒక్కో విద్యార్థికి 31.50 నుంచి 50 వరకు పెరిగింది. ప్రస్తుతం 3నుంచి 7వ తరగతి వరకు 1,200, 8 నుంచి 10వరకు 1,500, పోస్ట్‌మెట్రిక్ 2 వేల వరకు పెంచనున్నది. అయితే, కరోనా, ఇతరత్రా కారణాలతో రెండు, మూడేళ్లుగా నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం ఇబ్బందిగా మారింది. దీంతో సర్కారు మెస్‌చార్జీలు పెం చేందుకు నిర్ణయించింది. ప్రస్తుత మెనూ ప్రకారం రోజు రెండు పూటల భోజనం, ఉదయం టిఫిన్, సాయంత్రం స్నాక్స్, వారానికోసారి మాంసాహా రం అందించాల్సి ఉంటుంది. అయితే, అనేకచోట్ల గుత్తేదారులు మెనూ ప్రకారం భోజనం సరఫరా చేయడం లేదు. దీనిపై వా÷-దృ÷న్లు చేసిన ఫిర్యాదు మేరకు వెంటనే స్పందించిన ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా చార్జీలు పెంచుతున్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. త్వరలోనే రాష్ట్ర స్థాయిలో సంక్షేమ హాస్టళ్ల అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, మెస్‌చార్జీల పెంపు ప్రకటన చేయనున్నట్లు సమాచారం. మెస్‌చార్జీలు పెంచితే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన డే స్కాలర్లకు ఉపకార వేతనాలు కూడా పెరుగుతాయనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

జిల్లాలో పలుచోట్ల ఈదురుగాలులతో వర్షాలు

వికారాబాద్,మార్చి16(సమసమాజం): వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల వర్షంకురిసింది. మర్పల్లి మండల కేంద్రంలో వడగండ్ల వానపడింది. వికారాబాద్, పరిగి, పూడూరు మండలాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. గత వారం పది రోజుల నుంచి ఎండలు మండిపోతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో వర్షాలు కురియడంతో ప్రజలు ఉక్కపోత నుంచి ఉపశమనం పొందారు. రాబోయే ఐదు రోజుల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన ఓ మెస్తరు వానలు కురిసే అవకాశమున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించిన సంగతి తెలిసిందే. రాబోయే 48 గంటల్లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై, సాయంత్రం లేదా రాత్రి సమయాల్లో తేలికపాటి నుంచి మోస్తరు లేదా ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని బుధవారం వెల్లడించింది. జార్ఖండ్ నుంచి ఛత్తీస్‌గఢ్ మీదుగా తెలంగాణ వరకు ఉన్న ద్రోణి బుధవారం ఒడిశా వైపు కదిలిందని, తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి రాష్ట్రం వైపు గాలులు వీస్తున్నాయని, వీటి ప్రభావంతో వానలు పడుతాయని వివరించింది. రాష్ట్రంలోని పలు జిల్లాలకు వచ్చే ఐదు రోజులు యెల్లో హెచ్చరిక జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా బుధవారం వాతావరణం ఒక్కసారిగా చల్లపడినట్టు తెలిపింది. గురువారం నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, యాదాద్రి-భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు, వడగండ్లతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నది. శుక్ర, శని, ఆదివారాల్లో కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, యాదాద్రి-భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు, వడగండ్లతో కూడిన వర్షాలు కురిసే అవకాశమున్నట్టు వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని అధికారులు వివరించారు.

దేశానికే ఆదర్శంగా సంక్షేమ పథకాలు

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదరాబాద్,మార్చి16(సమసమాజం): సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ అన్నారు. నియోజకవర్గంలోని వివేకానందనగర్ డివిజన్ వెంకటేశ్వరనగర్‌కు చెందిన బీజేపీ నాయకురాలుసురేఖ గురువారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రజలతో పాటు ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరేందుకు క్యూ కడుతున్నారని ఆయన అన్నారు. దీంతో ఆయా పార్టీలకు కార్యకర్తలు కరువవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం రాజకీయాలు, ప్రాంతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందిస్తున్నదన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న కల్యాణ లక్ష్మి, దళిత బంధు, కేసీఆర్ కిట్, కంటివెలుగు సహా ఎన్నో పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని వెల్లడించారు. ఇతర రాష్ట్రాల్లోనూ ఈపథకాల అమలుకు ప్రజల నుంచి డిమాండ్‌లు వస్తుండటం సీఎం కేసీఆర్ దక్షతకు నిదర్శమన్నారు. కొత్తగా పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరికీ తగు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. పార్టీ పటిష్టత కోసం పాటుపడే వారికి భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో బంగారు తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, సంజీవరెడ్డి, భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్‌లకు చెందిన వారికి అత్యవసర వైద్య చికిత్సల నిమిత్తం మంజూరైన రూ. 21,71,000 సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తున్నదన్నారు. పేదరికంతో అనారోగ్యాలతో బాధపడే వారికి ఈ పథకం ఆర్థిక సాయంతో కార్పొరేట్ వైద్యంతో స్వస్థతను పొందుతున్నారన్నారు. దరఖాస్తుదారులకు వీలైనంత త్వరగా సహాయం అందేలా తాను కృషి చేస్తున్నట్లు విప్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు రఘునాథ్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్,చంద్రకాంత్‌రావు, చంద్రారెడ్డి, చంద్రమోహన్‌సాగర్ పాల్గొన్నారు.

మరోమారు కరోనా పంజా

రాజస్థాన్‌లో నలుగురు విదేశీయుల్లో గుర్తింపు



జయపుర,మార్చి16(సమసమాజం): ఇప్పుడిప్పుడే కరోనా నుంచి కోలుకుంటున్న సమయంలో ...మరోసారి ఈ ప్రాణంతక వైరస్ పంజా విసురుతోంది. రాజస్థాన్ లో నలుగురు విదేశీయులకు కరోనా పాజిటివ్ నిర్ణారణ కావడం కలకలం రేపుతోంది. ఆస్ట్రేలియా నుండి రాజస్థాన్‌ను సందర్శించడానికి వచ్చిన ఒక మహిళతో సహా నలుగురు విదేశీ పర్యాటకులకు కోవిడ్-19 పాజిటివ్ ఉన్నట్లు తేలింది. రాజస్థాన్‌ను సందర్శించేందుకు వచ్చిన నలుగురు ఆస్ట్రేలియన్లు..సవాయ్ మాధోపూర్‌లోని ఓ హోటల్ లో బస చేసినట్లు రాజస్థాన్ యూనివర్సిటీ ఫర్ హెల్త్ సైన్సెస్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సుధీర్ బండారీ తెలిపారు. నలుగురు జైపూర్ కు వచ్చారని..అక్కడ వారికి టెస్టులు నిర్వహించగా..కోవిడ్ ఉన్నట్లు తేలిందన్నారు. ప్రస్తుతం ఈ నలుగురు విదేశీయులు రాజస్థాన్ యూనివర్సిటీ ఫర్ హెల్త్ సైన్సెస్ లో చేరినట్లు వివరించారు. ఈ నలుగురిలో ముగ్గురి పరిస్థితి సాధారణంగా ఉందని..మరో వ్యక్తి స్వల్ప లక్షణాలతో చికిత్స పొందుతున్నారని వెల్లడించారు. మరోవైపు దేశంలో కరోనా కేసులు రోజు రోజుకు పెరుగుతుండటంతో ...కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్రాలను అలర్ట్ చేసింది. మార్చి 11వ తేదీన కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి రాజేష్ భూషణ్..అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు లేఖ రాశారు. కొన్ని రాష్ట్రాల్లో కోవిడ్-19 టెస్ట్ పాజిటివిటీ రేట్లు క్రమంగా పెరుగుతుండటంతో ....అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొత్త కేసులు రోజు రోజుకు పెరుగుతున్నా...ఆసువత్రుల్లో తక్కువగానే చేరుతున్నారని చెప్పారు. వ్యాక్సిన్ వేసుకోవడం వల్ల కోవిడ్ ప్రభావం తక్కువగా ఉందని..అయినా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కరోనా సృష్టించిన విలయతాండవం అంతా ఇంతా కాదు. మూడేళ్ల క్రితం చైనాలో వెలుగు చూసిన ఈ మహమ్మారి.. భారతదేశాన్ని అతలాకుతలం చేసింది. కరోనా దెబ్బకు మనదేశంతో పాటు.. ప్రపంచ దేశాల్లో లక్షలాది మంది మృత్యువాతపడ్డారు. ఎన్నో కుటుంబాలను కోవిడ్ విచ్ఛిన్నం చేసింది. ఎన్నో జీవితాలను నాశనం చేసింది.

సచిన్ వందో సెంచరీకి 11 ఏళ్లు

ఫోటోను షేర్ చేసిన బిసిసిఐ

సచిన్ రికార్డుకు చేరువలో కోహ్లీ

ముంబై,మార్చి16(సమసమాజం): దాదాపు మూడు దశాబ్దాలకు పైగా అంతర్జాతీయ క్రికెట్‌లో పరుగుల వరద పారించి.. తన క్లాస్ ఆటతో రికార్డులు బద్ధలు కొట్టి దిగ్గజాల చేతా ప్రశంసలు అందుకుని.. క్రికెట్ ఆటకు పర్యాయపదంగా నిలిచిన మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్. క్రికెట్ గాడ్‌గా పేరొందిన లెజెండరీ క్రికెటర్ అంతర్జాతీయ క్రికెట్‌లో 2012 మార్చి 16న కొత్త చరిత్ర లిఖించాడు. తనలో పరుగుల దాహం తగ్గలేదని నిరూపిస్తూ వందో సెంచరీ బాదాడు. క్రికెట్‌లో ఎవరికీ సాధ్యం కానీ అద్భుతాన్ని చేసి చూపించి ప్రపంచాన్ని ఔరా! అనిపించాడు. సచిన్ ఈ రికార్డు సాధించి 11 ఏళ్లు అవుతోంది. ఈ సందర్భంగా బీసీసీఐ ట్విట్టర్‌లో సచిన్ వందో సెంచరీ ఫొటోను షేర్ చేసింది. సచిన్ మైదానంలోకి దిగితే సెంచరీ కొట్టాలని కోరుకోని అభిమాని ఉండరు. తన అద్భుతమైన ఆటతో సచిన్ ఎన్నో రికార్డులు బ్రేక్ చేశాడు. అయితే.. 99వ శతకం తర్వాత వందో సెంచరీ కోసం అతను ఏడాది కాలంగా నిరీక్షించాల్సి వచ్చింది. చాలాసార్లు 90ల్లో ఔటై ఫ్యాన్స్‌ను నిరాశపరిచాడు. అయితే.. 2012 ఆసియాకప్‌లో మార్చి 16వ తేదీన క్రికెట్ అభిమానుల నిరీక్షణకు తెరపడింది. బంగ్లాదేశ్‌పై సచిన్ మళ్లీ తన బ్యాట్ పవర్ చూపించాడు. తనలో పరుగుల దాహం తగ్గలేదని నిరూపిస్తూ శతకం సాధించాడు. దాంతో, మూడు ఫార్మాట్లలో కలిపి వంద సెంచరీలు కొట్టిన తొలి క్రికెటర్‌గా మాస్టర్ బ్లాస్టర్ చరిత్ర సృష్టించాడు.వ్యక్తిగతంగా ఎన్నో రికార్డులు బ్రేక్ చేసిన సచిన్ వన్డే వరల్డ్ కప్ నెగ్గడం కోసం ఎనిమిదేళ్లు ఎదురుచూశాడు. 2011 వరల్డ్ కప్ విజయంతో తన కలను నిజం చేసుకున్నాడు. ఆటకు వీడ్కోలు పలికిన తర్వాత ఐపీఎల్‌లోనూ మెరుపులు మెరిపించాడు. ముంబై ఇండియన్స్‌కు ఆడిన సచిన్ తన బ్యాటింగ్ విన్యాసాలతో మరోసారి అభిమానులను అలరించాడు. చిన్ వంద సెంచరీల రికార్డును బద్ధలు కొట్టేది ఎవరు? అసలు అది సాధ్యమేనా? అనే ప్రశ్నలకు విరాట్ కోహ్లీ సమాధానంలా కనిపిస్తున్నాడు. టెండూల్కర్ వారసుడిగా కితాబులందుకుంటున్న కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు కొట్టిన ఆటగాళ్ల జాబితాలో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.ప్రస్తుతం కోహ్లీ ఖాతాలో 75 అంతర్జాతీయ సెంచరీలు ఉన్నాయి. గత ఏడాది ఆసియా కప్‌తో ఫామ్ అందుకున్న అతను వరుస సెంచరీలతో చెలరేగుతున్నాడు. బోర్డర్- గవాస్కర్ ట్రోఫీ ఆఖరి టెస్టులో మూడంకెల స్కోర్ చేశాడు. దాంతో, అంతర్జాతీయ క్రికెట్‌లో 75వ సెంచరీ నమోదు చేశాడు. కోహ్లీ ఇదే ఫామ్ కొనసాగిస్తే సచిన్ రికార్డును బ్రేక్ చేయడం ఖాయం అంటున్నారు మాజీ క్రికెటర్లు.

ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా వార్నర్

పంత్‌కు గాయాలతో నిర్ణయం

న్యూఢిల్లీ,మార్చి16(సమసమాజం): ఐపీఎల్ 2023 సీజన్ కోసం ఢిల్లీ క్యాపిటల్స్ కొత్త కెప్టెన్‌ను ప్రకటించింది. రెగ్యులర్ కెప్టెన్ రిషబ్ పంత్..రోడ్డు ప్రమాదంలో గాయపడి ఐపీఎల్‌కు దూరం కావడంతో...అతని స్థానంలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ డేవిడ్ వార్నర్‌కు సారథ్య బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు ఢిల్లీ క్యాపిటల్స్ మేనేజ్‌మెంట్ ట్విట్టర్ ద్వారా వెల్లడించింది.డిసెంబర్ 30న ఢిల్లీ కెప్టెన్ రిషబ్ పంత్ ఘోర రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఫ్యామిలీతో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ జరుపుకునేందుకు ఢిల్లీ నుంచి బయల్దేరిన పంత్ కారు డివైడర్‌ను ఢీకొని బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో పంత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఆ తర్వాత ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు సిరీస్?తో పాటు..పలు సిరీస్?లకు పంత్ దూరమయ్యాడు. పంత్ ఇంకా గాయాల నుంచి కోలుకోకపోవడంతో ఐపీఎల్ 2023లోనూ ఆడటం లేదు. ఈ క్రమంలో పంత్ స్థానంలో వార్నర్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా నియమించుకుంది. అటు 2015లో సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్‌గా డేవిడ్ వార్నర్ నియమించబడ్డాడు. ఆ తర్వాత హైదరాబాద్ ఐపీఎల్ ట్రోఫీని దక్కించుకుంది. అంతేకాదు తన సారథ్యంలో సన్ రైజర్స్‌ను వార్నర్.. ఐదు సార్లు ప్లేఆఫ్స్ వరకు తీసుకెళ్లాడు. ఫాంలేమితో పాటు..జట్టు వైఫల్యాలతో ఐపీఎల్ 2021 సీజన్‌లో వార్నర్ తన కెప్టెన్సీని కోల్పోయాడు. ఆ తర్వాత జట్టులో స్థానాన్ని కోల్పోయాడు. ఐపీఎల్ వేలంలో వార్నర్‌ను ఢిల్లీ దక్కించుకుంది.

కొత్త జెర్సీతో బరిలోకి దిగనున్న సన్‌రైజర్స్

రాబోయే సీజన్‌కు జెర్సీని ఆవిష్కరణ

హైదరాబాద్,మార్చి16(సమసమాజం): ఇండియన్ ప్రీమియర్ లీగ్-2023 సీజన్ కోసం సన్ రైజర్స్ హైదరాబాద్ కొత్త జెర్సీతో బరిలోకి దిగనున్నది. రాబోయే సీజన్‌కు సంబంధించి జెర్సీని ఆవిష్కరించింది. మయాంక్ అగర్వాల్, ఉమ్రాన్ మాలిక్, వాషింగ్టన్ సుందర్ కొత్త జెర్సీతో ఉన్న వీడియోను ట్విట్టర్ ద్వారా విడుదల చేసింది. పాత ఆరెంజ్ ఆర్మీ జెర్సీలో సమూలమైన మార్పులు చేయకుండా..సౌతాఫ్రికా20 లీగ్‌లో టైటిల్ నెగ్గిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ జెర్సీని పోలినట్టుగా ఆరెంజ్ జెర్సీపై నల్లరంగును అద్దింది. ఇదిలా ఉండగా.. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐపీఎల్-2023 సీజన్‌లో తన తొలి మ్యాచ్‌లో ఏప్రిల్ 2న హైదరాబాద్ వేదికగా రాజస్థాన్‌తో తలపడనున్నది. గత సీజన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు ఆరు విజయాలు, ఎనిమిది ఓటములతో 12 పాయింట్లతో పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో నిలిచి ప్లేఆఫ్‌కు అర్హత సాధించడంలో విఫలమైంది. ఇటీవల సన్‌రైజర్స్ హైదరాబాద్ కొత్త కెప్టెన్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. దక్షిణాఫ్రికా కెప్టెన్ ఐడెన్ మార్క్రమ్‌కు బాధ్యతలు అప్పగించింది. సౌత్ ఆఫ్రికా 20-20 లీగ్‌లో ఈస్టర్న్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి టైటిల్ అందించాడు. 2022లో సీజన్‌కు కెప్టెన్‌గా వ్యవహరించిన న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్‌ను సన్ రైజర్స్ హైదరాబాద్ విడుదల చేసింది. ఈ సీజన్‌లో 13 ఇన్నింగ్స్‌లో విలియమ్సన్ 216 పరుగులు చేశాడు. ఇటీవల జరిగిన వేలంలో మయాంక్ అగర్వాల్‌తో పాటు పలువురు ఆటగాళ్లను కోట్లు కుమ్మరించి కొనుగోలు చేసింది. మరి సీజన్‌లోనైనా సన్‌రైజర్స్ హైదరాబాద్ రాణించాలని అభిమానులు కోరుకుంటున్నారు.హెడెన్ మార్క్రమ్ (కెప్టెన్) హారీ బ్రూక్, మయాంక్ అగర్వాల్, హెరిచ్ క్లాసిన్, అబ్దుల్ సమద్, రాహుల్ త్రిపాఠి, ÷-లగెన్ ఫిలిప్స్, అభిషేక్ శర్మ, మార్కో జాన్సెన్, వాషింగ్టన్ సుందర్, ఫజల్‌హక్ ఫరూకీ, కార్తీక్ త్యాగి, భువనేశ్వర్ కుమార్, టీ నటరాజన్, ఉమ్రాన్ మాలిక్, వివ్‌రాంత్ శర్మ, అదిల్ రషీద్, మయాంక్ దగర్, అకీల్ హుస్సేన్, మయాంక్ మర్కండే, ఉపేంద్ర సింగ్ యాదవ్, అన్‌మోల్‌ప్రీత్ సింగ్, నితీశ్ కుమార్ రెడ్డి, సన్వీర్ సింగ్, సమర్థ్ వ్యాస్.

కోహ్లీ 110 సెంచరీలు చేస్తాడు

అతనిలో ఆ సత్తా ఉందన్న షోయబ్



ఇస్లామాబాద్,మార్చి16(ఆర్ఎన్ఎ): విరాట్ కోహ్లీ మళ్లీ ఫామ్‌లోకి వచ్చి ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టెస్టులో సెంచరీతో తన సత్తా చాటాడు. ఆ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో కోహ్లీ 186 రన్స్ చేశాడు. అయితే 1205 రోజుల తర్వాత టెస్టుల్లో అతను సెంచరీ కొట్టాడు. దాదాపు మూడేళ్ల తర్వాత అతను భారీ ఇన్నింగ్స్ ఆడాడు. తన చివరి సెంచరీకి.. 28వ టెస్టు సెంచరీకి అతను 41 ఇన్నింగ్స్ ఆడాల్సి వచ్చింది. ఆ సెంచరీతో అంతర్జాతీయ మ్యాచుల్లో కోహ్లీ సెంచరీలసంఖ్య 75కు చేరుకున్నది. అత్యధిక సెంచరీలు సాధించిన బ్యాటర్లలో సచిన్ తర్వాత స్థానంలో కోహ్లీ ఉన్నాడు. కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్న కోహ్లీ ఇక మళ్లీ సెంచరీల మోత మోగిస్తాడని పాకిస్థాన్ క్రికెటర్ షోయెబ్ అక్తర్ అంచనా వేశాడు. ఓ బీస్ట్‌లా పరుగుల ప్రవాహాన్ని సృష్టిస్తాడని, కోహ్లీ కచ్చితంగా వంద సెంచరీల మార్క్‌ను దాటేస్తాడని షోయెబ్ పేర్కొన్నాడు. కోహ్లీ ఫామ్‌లోకి రావడం తనకు ఆశ్చర్యం ఏమీ లేదని, కానీ అతనిపై ఉన్న కెప్టెన్సీ ప్రజర్ తగ్గిందన్నాడు. ఇప్పుడు అతను మెంటల్‌గా ఫ్రీగా ఉన్నాడని అక్తర్ తెలిపాడు. ఇప్పుడు అతను ఎంతో ఫోకస్‌తో ఇన్నింగ్స్ ఆడుతాడని, కోహ్లీ మొత్తం 110 సెంచరీలు కొట్టగలడన్న నమ్మకం తనకు ఉందని అక్తర్ అన్నాడు. రావల్పిండి ఎక్స్‌ప్రెస్‌గా పేరుగాంచిన షోయెబ్ అక్తర్.. తన ఇంటర్నేషనల్ కెరీర్ రోజుల్లో సచిన్ టెండూల్కర్‌ను ఫేవరేట్ వికెట్‌గా భావించేవాడినని చెప్పాడు. ఓ సారి కోల్‌కతాలో మ్యాచ్ ఆడుతున్న పుడు జరిగిన విషయాన్ని అతను చెప్పుకొచ్చాడు. సచిన్ వికెట్ తీసుకుంటానని తన టీమ్స్‌కు చెప్పినట్లు గుర్తు చేశాడు. ఆ మ్యాచ్‌లో తొలి బంతికే సచిన్ వికెట్ తీసినట్లు అతను చెప్పాడు. లక్ష మంది ప్రేక్షకుల మధ్య సచిన్ వికెట్ తీయడం సంతోషాన్ని ఇచ్చిందని, సచిన్ ఔటయ్యాక సగం స్టేడియం ఖాళీ అయ్యిందని షోయెబ్ పేర్కొన్నాడు.

రావణాసురగా వస్తోన్న రవితేజ

హీరో రవితేజ ధమాకా సినిమాతో ఇటీవలే హిట్టు కొట్టిన ఆయన తాజాగా.. మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. యూనిక్ థ్రిల్లర్ జోనర్ లో రావణాసుర సినిమా తెరకెక్కుతుండగా... ఈ చిత్రాన్ని సుధీర్ వర్మ డైరెక్ట్ చేస్తున్నారు. రావణాసుర మూవీలో అనూ ఇమ్మాన్యూయేల్, పూజితా పొన్నాడ, దక్షా నగార్కర్, ఫరియా అబ్దుల్లా, మేఘా ఆకాశ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఈ చిత్రానికి సంబంధించిన ఓ లిరికల్ పాటను చిత్రబృందం ఈరోజే విడుదల చేసింది. వెయ్యినొక్క జిల్లాల వరకు వింటున్నాము నీ కీర్తినే.. అంటూ సాగే ఈ పాట చాలా బాగుంది. హీరో రవితేజ, మేఘా ఆకాశ్ పై చిత్రీకరించిన ఈ సాంగ్ లో వారిద్దరూ చాలా అందంగా, స్టైలిష్ గా కనిపిస్తున్నారు. 1991లో వెంకటేష్ హీరోగా వచ్చిన సూర్య ఐపీఎస్ సినిమాలోని పాటకు ఇది రీమిక్స్. సిరివెన్నెల రాసిన ఆ పాటకు అప్పట్లో ఇళయరాజా సంగీతాన్ని అందించారు. ఇప్పుడు ఈ పాటను అనురాగ్ కులకర్ణి ఆలపించగా.. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో ఈ సాంగ్ తెరకెక్కింది. అయితే ఇప్పటి వరకు ఈ సినిమా నుంచి విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన వచ్చింది. మార్చి 6వ తేదీన విడుదలైన టీజర్ కు కూడా విశేష స్పందన లభించింది. టీజర్ లో ముందుగా క్రైమ్ చేసిన వ్యక్తి కోసం పోలీసులు వెతుకుతున్నట్లు చూపించి.. రవితేజ పాత్రను చాలా వైలెంట్ గా చూపించారు. అలాగే ఈ చిత్రంలో రవితేజ లాయర్ గా కనిపించబోతున్నట్లు టీజర్ చూస్తే అర్థం అవుతుంది.ఆయన హీరోనా, విలనా.. ఆయన క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది అనేది ఇప్పటికీ తెలియదు. అక్కినేని హీరో సుశాంత్ రావణాసుర సినిమాలో విలన్ పాత్రలో నటిస్తుండటం విశేషం. వీళ్లే కాకుండా రవితేజ రావణాసుర సినిమాలో రావు రమేశ్, మురళీ శర్మ, సంపత్ రాజ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. అభిషేక్ పిక్చర్స్, రవితేజ టీమ్ వర్క్ బ్యానర్లపై ఈ చిత్రం రూపుదిద్దు కుంటోంది. ఈ సినిమాకు హర్షవర్ధన్ రామేశ్వర్, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. రావణాసుర చిత్రం ఏప్రిల్ 7వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది.

దసరా చిత్రంపై పెరుగుతున్న అంచనాలు

నేచురల్ స్టార్ నాని హీరోగా పాన్ ఇండియా స్థాయిలో వస్తున్న సినిమా దసరా గురించి అందరికీ తెలిసిందే. అయితే దక్షిణాది భాషలతో పాటు హిందీలోనూ విడుదలకానున్న ఈ చిత్రంలో నానికి జోడిగా కీర్తి సురేష్ నటిస్తోంది. సుకుమార్ శిష్యుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఈ సినిమా పక్కా మాస్ మసాలా ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతోంది.ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి భారీగా బ్జడెట్ పెట్టి నిర్మిస్తున్నారు. సంతోష్ నారాయణ సంగీతం అందిస్తున్నారు. అయితే ఈ చిత్రం అదిరిపోయే రికార్డును సొంతం చేసుకుంది. ఇటీవలే విడుదలైన దసరా సినిమా ట్రైలర్ కి అనూహ్య స్పందన లభించింది. ఈ ట్రైలర్ ను మొత్తం ఐదు భాషల్లో విడుదల చేయగా... 20 మిలియన్లకు పైగా వ్యూస్ ను సాధించింది. అలాగే 4.60 లక్షల లైకులను రాబట్టింది. తెలుగుతో పాటు తమిళ్ కన్నడ మలయాళం హిందీ భాషల్లో రూపొందిన ఈ చిత్రం ఒకే రోజు ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతుంది. ఈ చిత్రంలో నాని ధరణిగా కనిపిస్తుండగా.. ఊర మాస్ లుక్ లో అదరగొట్టాడు. అదిరిపోయే ÷ట్లు పవర్ ఫుల్ డైలాగ్స్ ఉండడంతో ఎక్కువ మంది ఈ ట్రైలర్ ను ఇష్టపడుతున్నారు. అంతేకాదండోయ్ సినిమా ఎప్పుడెప్పుడు రిలీజ్ అవుతుందా అని తెగ వేచి చూస్తున్నారు. చిత్తు చిత్తుల గుమ్మ అంటూ వచ్చే ఐతుకమ్మ పాటతో మొదలైన ఈ ట్రైలర్ లో.. నాలాంటి అమ్మాయి దొరికిందంటే.. ధరణిగా పెట్టి పుట్టావురా నా కొడకా అంటూ కీర్తి చెప్పే డైలాగ్ ఒక్కొక్కనికి మొల్తాడు కింద గుడాల్ రాల్తాయ్ బ్యాంచెత్ అని నాని చెప్పే డైలాగ్ లు ట్రైలర్ లో హైలెట్ అయ్యాయి. అలాగే ఇటీవలే విడుదలైన చమ్కీల అంగీలేసి పాట కూడా నెట్టింటిని షేక్ చేస్తోంది. సినిమా టీజర్ పాటలు ట్రైలర్లు... చిత్రంపై భారీ అంచనాలు రేకెత్తిస్తున్నాయి. నాని కీర్తి సురేష్ లు హీరో హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాలో దీక్షిత్ శెట్టి సముద్రఖని సాయి కుమార్ వంటి వారు కీలక పాత్రలో నటిస్తున్నారు. సత్యం సూర్య సినిమాటోగ్రఫీ నవీన్ నూలి ఎడిటింగ్ చేస్తున్నారు. మార్చి 30వ తేదీన దేశవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. అయితే ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ కరీంనగర్ జిల్లాలోని గోదావరిఖని సింగరేణి వద్ద జరిగింది.

హీరోగా వస్తున్న రోషన్ కనకాల

యాంకర్ సుమ, నటుడు రాజీవ్ కనకాల గురించి తెలుగు సినీ ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. హీరోగా క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా రాజీవ్ కనకాల ఆయనకంటూ ప్రత్యేక ఫ్యాన్స్ ను సొంతం చేసుకోగా.. యాంకర్‌గా సుమ చిన్న పిల్లల నుంచి పండు ముసలి వాళ్ల వరకు అభిమానులుగా మార్చుకుంది. అయితే వీరి కుటుంబం నుంచి మరో హీరో సినీ ఇండస్ట్రీ ఎంట్రీ ఇవ్వబోతున్నారు. అతనెవరో కాదు రాజీవ్ సుమ కనకాల కుమారుడు రోషన్ కనకాల. రోషన్ కనకాల హీరోగా మహేశ్వరి మూవీస్ పతాకంపై ఓ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. క్షణం కృష్ణ అండ్ హిస్ లీల.. చిత్రాలతో విజయాల్ని అందుకున్న రవికాంత్ పేరేపు దర్శకత్వం వహిస్తున్నారు. పి. విమల ఈ చిత్రానికి నిర్మాతగా వ్యవహరిస్తుండగా... రోషన్ కనకాల పుట్టిన రోజును పురస్కరించుకొని బుధవారం సినిమాను ప్రకటించారు. అంతేకాదండోయ్ ఈ చిత్రంలో రోషన్ లుక్ ను కూడా విడుదల చేశారు. అందులో రోషన్ డీజే లుక్ లో కనిపిస్తున్నాడు. చెవిలో హెడ్ సెట్ బ్లాక్ గ్లాసెస్ యాష్ కలర్ హెడ్ విత్ వాచ్ తో చాలా స్టైలిష్ గా కనిపిస్తున్నాడు. కొత్తతరం రొమాంటిక్ కామెడీ చిత్రం ఇది. అయితే ఈ సినిమాకు ఇంకా పేరు పెట్టలేదు. రాజీవ్ కనకాల ట్రెండీ అవతారంలో కనిపిస్తారని.. సినీ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ చిత్రానికి నవీన్ యాదవ్ ఛాయాగ్రహణం అందిస్తుండగా.. శ్రీ చరణ్ పాకాల సంగీతం సమకూరుస్తున్నారు. కనకాల ఫ్యామిలీ నుంచి రోషన్ హీరోగా వస్తుండడంతో.. కనకాల ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. హీరోయిన్ ఎవరు కథ ఎలా ఉండబోతుందని అంతా గూగుల్ సెర్చ్ చేస్తున్నారు. ఇంకా కొంత కాలం ఆగితే తప్ప ఈ సినిమాకు సంబంధించిన అప్ డేట్లు బయటకు వచ్చేలా లేవు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA, Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**, RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in